క్లుప్తంగా

శుద్ధనీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లు



చింతకాయమందలో వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: గ్రామీణ ప్రజలకు శుద్ధ నీరు అందించేందుకే డాక్టర్ వైఎస్సార్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం చింతకాయమంద, గడ్డం వారిపల్లి గ్రామాల్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సురక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఊర్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, నాయకులు రామాంజినేయరెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నాగరంగయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మన్యూనత విడనాడాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి

గార్లదిన్నె: విద్యార్థులు ఆత్మన్యూనతా భావనను విడనాడాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులు మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లో ఎక్కువ సమయం గడపడంతో మానసిక సమస్యలు పెరుగుతున్నాయన్నారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించి 14416 టోల్‌ఫ్రీ నంబర్‌కి కాల్ చేస్తే వైద్యులు సలహాలు, సూచనలు చేస్తారన్నారు. పాఠశాల హెచ్‌ఎం సుంకన్న, సీహెచ్‌ఓ లోక్‌నాథ్, పీహెచ్‌ఎన్ అరుణకుమారి, ఏఎన్‌ఎం సావిత్రి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దపప్పూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం తబ్జుల గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగానే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే అందుబాటులో ఉంటారని స్వయంగా వచ్చి వివరించవచ్చన్నారు.మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ జగనన్నకు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) వైస్ ఎంపీపీ పప్పక కళావతి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి(పెద్దబాబు), పప్పక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

గుత్తి: అంగన్‌వాడీ సిబ్బంది సయమపాలన పాటించాలని సీడీపీఓ డిల్లీశ్వరి పేర్కొన్నారు. పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో బుధవారం ప్రాజెక్ట్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీపీ-1, పీపీ-2 రకం పుస్తకాలు, సాల్టర్ స్కేళ్లతో పాటు యూనిఫారం అందజేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



భోజనంపై ఆరా తీస్తున్న నాగరత్నమ్మ

నార్పల: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థినులతో సమావేశమై మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని ఆరా తీశారు. సర్పంచు రామాంజనేయులు, ఎంపీటీసీ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చొరవతోనే 'ముచ్చుకోట'కు మోక్షం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



లబ్ధిదారుడికి పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: దాదాపు 20 ఏళ్లుగా దిష్టిబొమ్మలా ఉన్న ముచ్చుకోట రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతోనే మోక్షం లభించిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ముచ్చుకోట రిజర్వాయర్ కాలువ పెచ్చులు ఊడిపోయి పూడుకుపోవడంతో ఆయన సొంత ఖర్చుతో మూడు రోజులుగా జేసీబీతో పూడికతీత పనులను చేయిస్తున్నారు. అందులో భాగంగా ఆయన కాలువ పూడికతీత పనులు ఎంతమేర పూర్తి చేశారన్న విషయాన్ని తెలుసుకునేందుకు బుధవారం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని స్థానిక నేతలకు సూచించారు. ఈసందర్భంగా అక్కడికి విచ్చేసిన రైతులను ప్రస్తుతం బోరుబావుల్లో నీరు పెరిగిందా అని ఆయన అడగ్గా రిజర్వాయర్ నీరు ఉండడంతో బోరుబావుల్లో సమృద్ధిగా నీరు పెరగడంతో బీడు భూములు సైతం సాగులోకి వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా ప్రతి ఎన్నికల్లో ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలని జేసీ సోదరులను అడిగి విసుగెత్తిపోయామని, నీరు విడుదల చేస్తే జేసీ సోదరుల మైనింగ్‌ల్లోకి నీరు వెళతాయని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే జలాశయానికి నీరు విడుదల చేయించంతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని వరదాయపల్లి, ముచ్చుకోట, చిక్కేపల్లి, అమ్మలదిన్నె, నామనాంకపల్లి గ్రామాల రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. కాలువ పూడికతీత పనులు పూర్తయిన తరువాత హెచ్చెల్సీ అధికారులతో మాట్లాడి మరోసారి రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చేలా చర్యలు చేపడతామని రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, జనార్ధన రెడ్డి, జయరామిరెడ్డి, నాగరాజు, జయప్ప, రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

తాడిపత్రి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బుక్కపట్నం వీధిలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు వైఎస్.జగన్ అని, పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పారు. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని మేనిఫెస్టోలో పెట్టి వాటిని అమలు చేశారని గుర్తు చేశారు. పారదర్శక పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జబ్బార్, జావిద్‌ఖాద్రీ, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, లక్ష్మిరంగయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



అర్జీదారుల సమస్య తెలుసుకుంటున్న ఆర్డీఓ మధుసూదన్

పెద్దపప్పూరు: గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఎటువంటి సమస్య వచ్చినా వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ మధుసూదన్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి దాదాపు 72 మంది తమ సమస్యలపై అర్జీలను ఆర్డీఓకు సమసర్పించారు. పెద్దపప్పూరు గ్రామానికి చెందిన బాబావలి అనే వ్యక్తి తనకు భూమిలేకున్నా 10 ఎకరాలు విస్తీర్ణం ఉన్నట్లు ఆధార్ లింక్ చూపిస్తోందని, దీంతో తన కూతురికి అమ్మఒడి పథకం వర్తించలేదని ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. రేపటిలోగా సమస్యను పరిష్కరిస్తామని ఆర్డీఓ బాబావలికి హామీ ఇచ్చారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయన స్వయంగా పరిశీలించిన అనంతరం వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అర్జీల రూపంలో వచ్చిన సమస్యలను పరిష్కరించిన వెంటనే వాటిని ఆన్‌లైన్‌లో నమోదుచేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మానాయక్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎస్‌ఆర్‌ఐటీ విద్యార్థులు

బుక్కరాయసముద్రం: రోటరీపురంలోని ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ బుధవారం తెలిపారు. ఈ నెల 12న జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి- 2 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2023 పోటీలను నిర్వహించారన్నారు. బాలుర రన్నింగ్ విభాగంలో అండర్-23 భువనేశ్వర్ ద్వితీయ స్థానం, హరికృష్ణ తృతీయ, బాలికల విభాగం అండర్-20లో ఆశ్రిత ద్వితీయ, నాజ్‌మున్ సహార్ తృతీయ స్థానం సాధించారన్నారు. షాట్‌పుట్ విభాగం అండర్-20లో బాలాజీ మొదటి స్థానం, వడ్డే గణేష్ ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో నజ్‌మున్ సహార్ ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు. డిస్క్‌త్రో విభాగం అండర్-23లో మహమ్మద్ మొదటి, ఉదయ్‌కిరణ్ ద్వితీయ, అక్షాద్ హుసేన్ తృతీయ స్థానం సాధించారన్నారు. లాంగ్ జంప్ బాలురు అండర్-23 విభాగంలో మహమ్మద్ తృతీయ, జావిలిన్ త్రో అండర్-23 విభాగంలో ఉదయ్ కిరణ్ నాలుగో స్థానం, అండర్-20 విభాగంలో వడ్డే గణేష్ మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు టీపీఓ రంజిత్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, అమరేష్ అభినందించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో ఆరోగ్య రక్ష

నార్పల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలందరికీ ఆరోగ్య రక్ష లభిస్తుందని ఎంపీపీ నాగేశ్వరావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలపై సర్వే చేస్తారన్నారు. అనంతరం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యులతో చికిత్సలు చేయిస్తారన్నారు. ఎంపీడీఓ దివాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండలంలో ఈనెల 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి శాంతి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వైద్యసిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ వలంటీర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఇంటింటా సర్వే చేస్తారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు యాప్‌లో నమోదు చేసి వారికి అవసరమైన పరీక్షలు చేస్తారన్నారు. ఎంపీడీఓ తేజోత్స్న, డాక్టర్ షమీన్ తాజ్, సీహెచ్‌ఓ లోక్‌నాథ్ పాల్గొన్నారు.

పుట్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ యోగానంద రెడ్డి అన్నారు. బుధవారం వైకేపీ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15 నుంచి ప్రతి వలంటీర్ పరిధిలోని ఇంటింటినీ ఆరోగ్య సిబ్బందితో కలిసి సర్వే చేయడంతో పాటు వారికి అవసరమైన వైద్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశ్యమన్నారు. డీటీ మల్లేష్, ఎంఈఓ శ్రీదేవి, డాక్టర్లు శ్రీవాణి, హిమబిందు, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

శింగనమల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15 నుంచి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేపట్టాలన్నారు. ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీఓ నిర్మలాకుమారి, తహసీల్దార్ ఈశ్వరమ్మ తదితరులున్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం

పామిడి: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలూ అవసరమని ఎంఈఓ జయానాయక్ అన్నారు. బుధవారం స్థానిక టీసీ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం అండర్-14 విభాగంలో బాల బాలికలకు ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ప్రతిభచూపిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

శింగనమల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. బాలికల విభాగంలో 100 మీటర్లు పరుగుపందెంలో సింధుజ(ఎంజేపీ స్కూల్), 200, 400 మీటర్ల పరుగుపందెంలో ఉదయశ్రీ(కేజీబీవీ), 800 మీటర్లు పరుగుపందెంలో మల్లీశ్వరి(కేజీబీవీ) ప్రథమ స్థానంలో నిలిచారు. హైజంప్‌లో సంజన(ఎంజేపీ), లాంగ్‌జంప్‌లో సింధుజ(ఎంజేపీ), షాట్‌పుట్‌లో భవ్యశ్రీ(ఎంజేపీ), డిస్క్‌త్రోలో భవ్యశ్రీ(ఎంజేపీ), జావలిన్‌త్రోలో మౌనిక(ఎంజేపీ)లు విజేతలుగా నిలిచారు. బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో కౌశిక్‌రెడ్డి(సలకంచెర్వు), 200 మీటర్లు పరుగు పందెంలో జైవంత్ ముకుంద(సలకంచెరువు), హైజంప్‌లో రంజిత్(సలకంచెరువు), లాంగ్‌జంప్‌లో శివకుమార్(శింగనమల), షాట్‌పుట్‌లో నాగసుదీప్(శింగనమల), డిస్క్‌త్రోలో యోగేంద్ర(శింగనమల), జావలిన్‌త్రోలో హరి(సలకంచెరువు) గెలిచారు.

అన్ని వర్గాలకూ న్యాయం



సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కావేటిసముద్రం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రజలు మరోసారి జగనన్న ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ పవన్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లెనాగేశ్వర్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా కత్తి లక్ష్మీనారాయణరెడ్డి



తాడిపత్రి అర్బన్: తాడిపత్రి పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా కత్తి లక్ష్మీనారాయణరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. రెండు రోజుల క్రితం వయో భారంతో ఆయన తన అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బుధవారం పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో తిరిగి ఆయన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

పెద్దవడుగూరు: మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ వెంకట్రాముడు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఏఓ మల్లీశ్వరి ఉన్నారు.

ఈయూ నేతల సంబరాలు

గుంతకల్లుటౌన్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు(జీఓ 97) ఇవ్వడం పట్ల ఆ యూనియన్ నాయకులు బుధవారం స్థానిక డిపో వద్ద సంబరాలు జరుపుకున్నారు. కేక్‌ను కట్ చేసి కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు. డిపో మేనేజర్‌ను కలిసి ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని అందజేశారు. కార్యక్రమంలో ఈయూ డిపో అధ్యక్ష, కార్యదర్శులు మల్లయ్య, కృష్ణ, రీజినల్ సభ్యులు షాషావలి, లోకేష్, నాయకులు జోసెఫ్, బసవరాజు, ఎంకె.మూర్తి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

తాడిపత్రి అర్బన్: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం మెయిన్‌బజార్‌లోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్ పింఛన్ కానుకతో నిస్సహాయులకు భరోసా



లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు

గుంతకల్లుటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక పథకం నిస్సహాయులకు భరోసినిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలో 12 రోజుల వ్యవధిలోనే రెండో విడత 269 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. కులం,మతం, వర్గం, పార్టీ అనే తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్ల పంపిణీ జరుగుతోందని చెప్పారు. ఒకటో తేదీ సూర్యోదయానికి ముందే పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. టీడీపీ హయాంలో పింఛన్లను ఎలా కట్ చేయాలే, భారాన్ని ఎలా తగ్గించుకోవాల అని దుర్మార్గపు చర్యలు చేపట్టారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, భువన, కౌన్సిలర్లు కెవి.నాగరత్న, మహాలక్ష్మి, మెహరున్నీసా, జేసీబీ చాంద్‌బాషా, సుధాకర్, ప్రభాకర్, సుమోబాషా, కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్ మాబు, చెన్నమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌లు మాచర్ల శివ, సంపత్‌ఆచారి, యూనస్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తోందని సర్పంచ్‌లు సుశీలమ్మ, మోటా పాపన్న, మహబూబ్‌బీ, మజ్జిగ గోపాల్, ఎంపీటీసీ శంకరమ్మ తెలిపారు. బుధవారం బసినేపల్లి తండా, పి.ఎర్రగుడి, బసినేపల్లి, లచ్చానుపల్లి గ్రామాల్లో కొత్త లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతు, వైఎస్సార్‌సీపీ నాయకులు లాలునాయక్, షెక్షావలి, బోయలక్ష్మీనారాయణ, వలినాయక్, పద్మనాయక్, కృష్ణనాయక్, కార్యదర్శులు ధనలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

గుత్తి: స్థానిక 14వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ కృపా సుజాత, వార్డు ఇన్‌చార్జ్ బింగి బాబు, సచివాలయ కన్వీనర్ హేమలత, అడ్మిన్ వినయ్ కొత్తగా మంజూరైన 8 మందికి బుధవారం పింఛన్ల సొమ్ము అందించారు. 3వ వార్డులో కొత్తగా మంజూరైన పది మందికి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు గురుప్రసాద్ యాదవ్, పురుషోత్తం, 22వ వార్డులో కొత్తగా మంజూరైన 18 మందికి చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, సచివాలయ పట్టణ కన్వీనర్ రంగస్వామి , షఫి పంపిణీ చేశారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక అంబేడ్కర్ నగర్‌లోని కమ్యూనిటీ హాలులో బుధవారం 24 మంది డప్పు కళాకారులకు కొత్త మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. అంబేడ్కర్ నగర్ సచివాలయ కన్వీనర్ సందె పాకుల నాగాంజనేయులు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండలంలో కొత్తగా 487 మందికి బుధవారం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ లక్ష్మినారాయణ తెలిపారు. చందన గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శివకేశవ రెడ్డి 13 మందికి పింఛన్ సొమ్ము అందజేశారు.

శింగనమల: అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోందని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 218 కొత్త పింఛన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్ నాగమునెమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెస్ట్ నరసాపురంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్ పర్సన్ గీత, సర్పంచ్ వెంకట్రాముడు, సీ.బండమీదపల్లిలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, సర్పంచ్ సరోజమ్మ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

నేడు ఆత్మీయ సమావేశం

గుత్తి: గుంతకల్లులో గురువారం వైఎస్సార్ సీపీ నియోకవర్గ స్థాయి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆత్మీయ సమావేశానికి సోషల్ మీడియా ప్రతినిధులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియా మండల కన్వీనర్ గాదిలింగేశ్వర, కో-కన్వీనర్లు దేవేంద్ర, శివ, గురు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తాగునీరు పొదుపుగా వాడుకోండి

గుంతకల్లుటౌన్: మున్సిపాల్టీ ద్వారా సరఫరా చేసే తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున ప్రజలకు సూచించారు. బుధవారం ఉదయం పట్టణంలోని 18వ వార్డు వాల్మీకినగర్‌లో ఆయన పర్యటించారు. కాలనీలో నీటి సమస్యలు, ఇంటింటా చెత్తసేకరణ, పారిశుద్ధ్య పనులు ఎలా జరుగుతున్నాయని ఆరా తీశారు. నీటి పరీక్షలు నిర్వహింపజేసి నాణ్యతను పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి అర్బన్: స్థానిక యల్లనూరు రోడ్డులోని 20 వార్డులో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఎంపీడీఓకు పరామర్శ

పామిడి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్‌ను బుధవారం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, బీసీ నేత జోజోడే కుమార్, 11వ వార్డు బూత్ కన్వీనర్ బీ నవీన్ కుమార్, యువనేత నీలూరు హరినాథ్‌రెడ్డి పరామర్శించారు. ఎంపీడీఓ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పంట నమోదు పక్కాగా చేపట్టండి



పంట నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ

గుంతకల్లు రూరల్: పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఉరవకొండ ఏడీఏ పద్మజ సిబ్బందికి సూచించారు. బుధవారం ఆమె ఏఓ కే.స్వాతితో కలిసి అయ్యవారుపల్లి, నాగసముద్రం, నెలగొండ, దోనిముక్కల, గుంతకల్లు పొలాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పంట నమోదుకు ఈనెల 31 చివరి తేదీ కావడంతో ప్రతి రైతు పంట నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

'వైఎస్సార్ రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోండి

పుట్లూరు: వైఎస్సార్ రైతు భరోసా కోసం అర్హులైన రైతులు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ కాత్యాయని బుధవారం తెలిపారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొంది కుటుంబంలో వైఎస్సార్ రైతు భరోసా లబ్ధిదారులు లేకపోతే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఆర్బీకేల్లో సంప్రదించాలన్నారు.

చల్లా సుబ్బరాయుడుకు ఘన నివాళి

తాడిపత్రి: మాజీ ఎమ్మెల్యే చల్లా సుబ్బరాయుడు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు బుధవారం చల్లవారిపల్లి వద్ద ఉన్న ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. పట్టణంలోని యల్లనూరు కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి చల్లా సుబ్బరాయుడు మనువడు చల్లా గౌతమ్ తన కుటుంబ సభ్యులతో కలసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రమణ మహర్షి వృద్ధాశ్రమం, ఆవులతిప్పాయపల్లిలోని అనాథ శ్రమం వస్త్రదానంతోపాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చల్లా కుటుంబ సభ్యులు శ్రీదేవి, నాగేంద్ర ప్రసాద్, గుణరంజన్, చల్లవారిపల్లి సర్పంచ్ సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, మోహన్‌కృష్ణ, విశ్వనాథ్, షబ్బీర్, హాజీ, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

యాడికి: తిరునాంపల్లె సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు.. చెన్నయ్‌కు చెందిన ఓ కుటుంబం కారులో యాడికి మీదుగా ఆదోనికి బయలుదేరింది. తిరునాంపల్లె సమీపంలో ముందు పోతున్న బస్సును ఓవర్ టేక్ చేయబోతున్న కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. కారుల పల్టీలు కొడుతూ రోడ్డు అవలివైపునకు దూసుకెళ్లింది. ఘటనలో కారులో ఉన్న చెన్నయ్ వాసులు శ్రీనివాసులు, గోవిందరాజులుకు తీవ్రగాయాలయ్యాయి. జేపీఎస్, జయలక్ష్మి, ఉషారాణి స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఎస్ఐ తన వాహనంలో యాడికి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అనుమతి తప్పనిసరి

యల్లనూరు: మండలంలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేనిదే విగ్రహాలు నిలబెట్టకూడదన్నారు.